నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
7 మే 2017

తొలి దశలో ముందడుగేసిన ఫ్రెంచ్ ఓటర్లు



చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
ఛైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ప్రశ్న.. సార్..మనసైన్యం విషయంలో పాకిస్తాన్ సైన్యం అనుసరిస్తున్న పైశాచిక కృత్యాలపై కామెంట్ ప్లీజ్!

జవాబు.. పైశాచికం అని మీరే అన్నారుగా అదే నిజం.అయితే ఇలాంటి సంఘటనలు తిరిగి జరగగుండా కేంద్రం గట్టి చర్యలకు ఉపక్రిమించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా దేశ రక్షణకోం అహరహం ప్రాణాలు ఫణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైన్యం విషయంలో కూడా పార్టీలు రాజకీయ లబ్ధికోసం పాకులాడుతున్నాయా అనిపిస్తుంది. పార్టీల స్టేట్ మెంట్లు చూస్తుంటే...ఈ ,ధోరణి మారాలి. ప్రభుత్వానికి ప్రతిపక్షాలు చేదోడు వాదోడుగా నిలవాలి. యుద్ధోన్మాదంతో పాక్ సైన్యం పాల్పడే అకృత్యాలను అంతర్జాతీయ వేదికలపై భారత్ గట్టిగా వినిపించాలి. సంఘటనలు జరిగినప్పుడే కాకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో అంతర్జాతీయంగా పాక్‌ను దోషిగా నిలపాల్సిన అవసరం ఉంది. జై జవాన్.

ప్రశ్న.. అటు ఏపీలో,ఇటు తెలంగాణలో పాలక,ప్రతిపక్షాలు రైతుల విషయంలో అనుసరిస్తున్న ధోరణి సరైనదే అంటారా?

జవాబు....కాదు. అది సరైన విధానం కాదు. ఆరుగాలం రైతు పండించిన పంట మార్కెట్ కు వచ్చేలోగానే, వాటి కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. అలా తీసకోని పక్షంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలి. అంతే కాని తామే రైతు పక్షపాతిని అనిపించుకోవాలని పాలక పక్షం, ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధికోసం ఆరాట పడుతున్నాయేమో అనిపిస్తోంది. లేదంటే భవిష్యత్తు తరాలు గతంలో రైతు అనేవాడు ఉన్నాడు అని చెప్పుకునే పరిస్థితులు దాపురించే ప్రమాదం పొంచిఉంది.

ప్రశ్న... సార్ తెలంగాణలో కొలువుల జాతర మొదలైెందంటున్నారు. కామెంట్ ప్లీజ్!

జవాబు...చాలా మంచి పరిణామం..తెలంగాణ ఉద్యమం సాగిందే నీళ్లు, నిధులు ,ఉద్యోగాలు ప్రాతిపదికన. తెలంగాణ ఏర్పడి తర్వాత నిరుద్యోగులు ఉద్యోగ ప్రకటనల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ఏ ప్రకటన వచ్చినా కోర్టుకేసులు లేకుండా సాఫీగా సాగుతుందా అనే అనుమానాలు లేకపోలేదు. డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుందన్నారు..కానిస్టేబుల్స్ ఫలితాలు వెలువరించారు.గురకులం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇంతకు ముందు కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో కోర్టులు కలుగుజేసుకున్నాయి. గతంలో గ్రూప్ ఎగ్జామ్స్ మీద కోర్టులకు వెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటే మరీ మంచిది. లేదంటే నిరుద్యోగ యువత మరీ నిరుత్సాహానికి గురయ్యే ప్రమాదం ఉంది మరి. అంతా మంచే జరగాలని కోరుకుందాం.

ప్రశ్న..,సార్ గవర్నర్‌గా నరసింహన్‌ను మూడోసారి కొనసాగించడం వెనుక అంతర్యం ఏమై ఉంటుందంటారు?

జవాబు...అంతర్యం ఏదైనా ఓ మంచి పరిణామం. ఎందుకంటే ఒక ప్రభుత్వం నియమించిన గవర్నర్‌ను మరో ప్రభుత్వం కొనసాగించడం దాదాపు అరుదు. కేంద్రం లో అధికారంలోకి వచ్చిన పార్టీ, అంతకు ముందు నియమించిన గవర్నర్లను మార్చి తమ పార్టీకి చెందిన అనుకూలమైన వారిని నియమించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ విధానమే గవర్నర్ వ్యవస్థను నీరుగార్చినట్లైంది. అయితే బీజేపీ అధికారంలోకి వచ్చిన తమిళనాడు గవర్నర్ రోశయ్యను పదవీ కాలం ముగిసే వరకు ఉంచారు. నరసింహన్ ను కొనసాగించడం, ఇప్పుడు కాలం పొడిగించడం జరిగింది. కొందరిని సాగ నంపారనుకోండి.అది వేరే విషయం..ఇలాంటి సంప్రదాయం కొనసాగితే గవర్నర్ వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పురుగుతుంది.

ప్రశ్న.. సార్ ఇటీవల తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కల్గిస్తున్నాయి.బాధ్యులు ఎవరంటారు?

జవాబు..తిలాపాపం తలా పిడికెడు. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు, ముఖ్యంగా డ్రైవర్లు, ట్రాన్స్ పోర్టు వెహికిల్స్ అయితే యజమానులు అందరూ బాధ్యులే. ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వర్తించక పోవడం వల్లే యాక్సిడెంట్స్ కారణం అవుతోంది. ఇటీవల వైజాగ్ లో జరిగిన ప్రమాదంలో ఓ పోలీసు అధికారి కుటుంబం ఎంతటి ఘోర విషాదంలో మునిగిపోయిందో తెలిసిందే. ఏపీలో ధర్నా చేస్తున్న రైతుల మీదికి లారీ దూసుకెళ్లిన ఘటన. శుక్రవారం రాత్రి గుంటూ ఃరులో జరిగిన ప్రమాదం ఇవన్నీ పెను విషాదం మిగిల్చాయి. అందుకే అందరూ నిర్లక్ష్యం వీడాలి. నిబంధనలు సక్రమంగా పాటించాలి. లేదంటే రహదారులు మృత్యుదారులుగా మారుతాయి.

ప్రశ్న...తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఎరువుల పంపిణీ పై మీ కామెంట్ !

జవాబు..మంచి ఆలోచన..మంచి నిర్ణయం.. రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారు,. దీంతో వచ్చిన పంట దిగుబడి అప్పులకే సరిపోతుంది. దీంతో మళ్లీ కొత్త అప్పులు చేయక తప్పని పరిస్థితి. ఉచితంగా ఎరువులు అందించ గల్గితే అన్నదాతలపై కొంతైనా అప్పుల భారం తగ్గుతుంది. ఇక్కడ మరో మాట చెప్పుకోవాలి, ఎరువులు అందించడమే కాకుండా, రైతులకు వ్యవసాయం ఖర్చుల కోసం బ్యాంకుల ద్వారానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడు ప్రైవేటు వ్యక్తులు, వ్యాపారుల నుంచి అప్పులచేసి, అధిక వడ్డీలు కట్టే బాధ అన్నదాతకు తప్పుతుంది. ఇన్ని చేసినా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించక పోతే ఉచిత ఎరువులు, బ్యాంకు రుణాలు కూడా ఆశించిన ప్రయోజనం ఇవ్వవు. రైతులు మేలు చేసే ఏ పథకమైనా అది ఏ ప్రభుత్వం చేసిన మనం స్వాగతించాల్సిందే.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

లెజెండ్

బారతదేశం గర్వించ శాస్త్ర వేత్తల్లో సర్ జగదీశ్ చంద్రబోస్ ఒకరు. ఇతను చేసిన పరిశోధనల విజ్ఞానం ఇప్పటికి మనకు ఎంతగానో ఉపయోగ పడుతుందంటే అతిశయోక్తి కాదు.వృక్ష శాస్త్రంలో ఆయన సాగించిన పరిశోధనలు అమూల్యం. అలాంటి మహోన్త సైంటిస్ట్‌కు సంబంధించిన విశేశాలు ఈ వారం మీకోసం..

సర్ జగదీశ్ చంద్రబోస్





రేడియో విజ్ఞాన పితామహుడు సర్ జగదీశ్ చంద్ర బోస్. దేశం గర్వించ తగ్గ, బెంగాల్ కు చెందిన ప్రముఖ శాస్త్ర వేత్త. 1858 నంవంబర్ 30, ఆంగ్లేయుల పాలలోని బెంగాల్ ప్రావెన్స్‌లో జన్మించారు. రేడియో మరియు మైక్రోవేవ్ ఆప్టిక్స్‌తో వృక్ష శాస్త్రంలో గణనీయ మైన ఫలితాలు సాధించిన సైంటిస్ట్.

నాటి బెంగాల్ ప్రావెన్సీలో జన్మించిన బోస్, కలకత్తాలోని సెయింట్ జేవియర్ కళాశాల నుంచి డిగ్రీ పట్టా పుచ్చుకున్నారు. అనంతరం వైద్య విద్యకోసం లండన్ వెళ్లారు. అనారోగ్య కారణాల వల్ల చదువుకు మధ్యలోనే స్వస్తి పలికి ఇండియాకు తిరిగి వచ్చారు. కోల్‌కతా లోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యునిగా చేరారు. ఆ కళాశాలలో జాతి వివక్ష కొనసాగుతున్నా, సరైన నిధులు లేక పోయినా బోస్ మాత్రం పరిశోధనలు కొనసాగించారు.

పరిశోధనలు..

వైర్‌లెస్ సిగ్నలింగ్ పరిశోధనలో బోస్ అద్భుతమైన ప్రగతి సాధించారు. రేడియో సిగ్నలింగ్ గుర్తించేందుకు అర్ధవాహక జంక్షన్లను మొదటి సారిగా వాడింది జగదీశ్ చంద్రబోస్ కావడం గమనార్హం. అయితే తన పరిశోధనలను వ్యాపారాత్మకంగా కాకుండా, వాటి ఆధారంగా సైంటిస్టులు ఇతర పరిశోధనలు చేసి , నూతన అవిష్కరణలు చేసేలా ా ఉండాలని ఆశించిన బోస్, తన పరిశోధనలను బహిర్గం చేశారు.

ఆవిష్కరణలు....క్రెస్కోగ్రాఫ్...

బోస్ వృక్ష, భౌతిక శాస్త్రంలో అద్భుతమైన ఆవిష్కరణలు చేశారు. బోస్ ఆవిష్కరించిన పరికరం క్రెస్కో గ్రాఫ్. దీన్ని ఉపయోగించి వివిధ రకాలైన పరిస్థితుల్లో మొక్కలు ఎలా స్పందిస్తాయో ప్రయోగాత్మకంగా బోస్ నిరూపించారు.తద్వారా జంతువు, వృక్ష కణాజాలాల్లో సమాంతర పరిశోధనలు చేశారు మన బోస్. సన్ని హితులు ప్రోద్బలంతో తాను ఆవిష్కరించిన వాటిలో ఒక దానికి పెటెంట్ కోసం దరఖాస్తు చేశారు బోస్. అయితే అది ఆయనకు ఇష్టం లేదు. బోస్ ఆవిష్కరించిన రేడియోకు సంబంధించిన 60జీహెచ్‌జెట్ పరికరం ఇప్పటికి బోస్ ఇంస్టిట్యూట్‌లో చూడవచ్చు.

రేడియో తంరంగాలు..

చంద్రబోస్ ప్రముఖంగా రెడియో మరియు మైక్రోవేవ్ ఆప్టిక్స్ తో వృక్షశాస్త్రంలో సాధించిన ప్రగతి అనితర సాధ్యం. అందుకే ఆయనను రేడియో విజ్ఞానంలో పితామహునిగా పేర్కొంటారు. 1904లోనే భారత దేశం నుంచి అమెరికా దేశవు పేటెంట్ హక్కులు పొందిన మొదటి వ్యక్తి. తన అపూర్వ పరిశోధనల ఫలాలను మాత్రం మనకు వదిలేసిన సర్ జగదీశ్ చంద్రబోస్, 1938 నవంబర్ 23న తన 78వ ఏట ఇక సెవంటూ అనంత లోకాలకు వెళ్లిపోయారు.

పరిశోధనా రంగాలు..

భౌతిక శాస్త్రము , జీవభౌతిక శాస్త్రము, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, పురాతత్వ శాస్త్రం, బెంగాలీ సాహిత్యం, బంగ్లా సైన్స్ ఫిక్షన్ రంగాల్లో బోస్ పరిశోధనలు సాగించి ఫలితాలు సాధించారు. ఆయన ప్రతిభకు తార్కాణంగా ఆయనకు దక్కిన గౌరవాలు అనేకం. ఆయన గౌరవార్ధం 2009లో ఇండియన్ బొటానిక్ గార్డెన్‌కు జగదీష్ చంద్రబోస్ బొటానిక్ గార్డెన్‌గా నామకరణం చేశారు. పుస్తకాలు, జర్నల్స్ం ఆయన పబ్లిష్ చేసి తన పరిశోధనా విజ్ఞానాన్ని భావితరాలకు అందించన మహనీయుడు సర్ జగదీశ్ చంద్రబోస్.

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

ఈ వర్షం సాక్షిగా..

అమ్మా
ఆకాశం వర్షిస్తోంది జలజలా
సెల ఏరు ప్రవహిస్తోంది
గలగలా
స్వచ్ఛమైన నీ చల్లని
నవ్వులా....

తడిసి ముద్దైన చెట్టు కొమ్మల్లో
ఒదిగిన ఆ గువ్వల జంటలా
నీ ప్రేమ జడిలో తడిసి ముద్దైన
నాకు
పచ్చని నును వెచ్చని నీ
కౌగిలిలో
ఒదిగి పోవాలనుంది
గువ్వలా..

అందుకే రాతిరంతా ఎదురు
చూశాను
నువ్వొస్తావని, కరుణిస్తావని..
చిరు కొమ్మ సవ్వడి చేసినా
చిరుగాలి కదలాడినా
నువ్వొస్తున్నావన్న ఆశతో
చూసా..

నీకోసం ఎదురు చూసి ఎదురు
చూసి
నిద్రాదేవి ఎప్పుడు
నన్నావహించిందో
తన ఒడిలో సేద దీర్చిందో
తెలీదు
కానీ నువ్వు మాత్రం రాలేదు

అందుకే ...అమ్మా..
ఈ వర్షం సాక్షిగా చెబుతున్నా
నీ కోసం ఈ జన్మంతా
నిరీక్షిస్తుంటా
మరు జన్మలోనైనా వేచి ఉంటా
నువ్వొచ్చి కరుణిస్తావన్న
ఆశతో..

రన్నింగ్ వాయిస్

పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.



వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి.వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

'కూని'రాగాలు

గుండె గొంతుకతో కలిస్తేనే మంచి పాట..!
మనసు మనసు ఊసులాడితేనే ఓ బాస..!!

కలయిక కల్లలైతే వయసుకు భంగపాటు..!
కలతలు కలకాలముంటే మాటకు ఎడబాటు..!!

అమాయకత్వం ఆసరాతో వంచించకూడదు..!
ప్రలోభంతో ప్రతిభను స్వాధీనపరచకూడదు..!!

బంధాలు బలోపేతమైతేనే శక్తికూడుతుంది..!
గ్రంధాలు చదువుతుంటే భక్తి ఏర్పడుతుంది..!!

వెనక్కి తగ్గితే అనుమానం బలపడుతుంది..!
వెంటాడుతుంటే నమ్మకం సన్నగిల్లుతుంది..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఆ మాత్రం తెలియదా?

'ఉప్మాలో ఇంత పొడవైన వెంట్రుక వచ్చింది . అంటే దీనర్థం ఏంటయ్యా?' కోపంగా అడిగాడు అప్పారావ్.
'ఆ మాత్రం తెలియకపోతే ఎలా సార్..అది ఆడవాళ్లు చేసిన ఉప్మా' తాపీగా బదులిచ్చాడు సర్వర్

ధర తగ్గనీ..!

పార్కులో ఇద్దరు ప్రేమికులు మాట్లాడుకుంటున్నారు.
'ఇంతకీ నా మెడలో తాళి ఎప్పుడు కడతావ్?' అడిగింది ప్రియురాలు
'బంగారం ధర కాస్త తగ్గాక ఆలోచిద్దాం' చెప్పాడు ప్రియుడు.

వంద శాతం

కొడుకు : డాడీ...ఇవాళ నాకు వంద మార్కులు వచ్చాయి...
తండ్రి : వెరీ గుడ్..మై చైల్డ్...ఎప్పుడూ ఇలానే మార్కులు తెచ్చుకోవాలి. ఇంతకీ ఏ సబ్జెక్టులో వచ్చాయి వంద మార్కులు....
కొడుకు : అన్ని సబ్జెక్టులు కలిపి వంద మార్కులు వచ్చాయి డాడీ...

ఫన్ చ్ లైన్

నారు







వైవిధ్యమైన కథ, కథనాలతో తెరకెక్కిన చిత్రాలు ప్రేక్షకుల విశేష ఆదరణతో సిరీస్‌గా రూపొంది సంచలనాలు సృష్టిస్తున్నాయి. వీటిల్లో కొన్ని కమర్షియాలిటీకి పెద్ద పీట వేస్తే, మరికొన్ని మానవ సంబంధాల ప్రాధాన్యంతో ప్రేక్షకులను అలరించాయి. 'ద కరాటే కిడ్' సిరీస్ రెండో కోవకి చెందిన సిరీస్. జీవితంలో విజయం సాధించాలనుకునే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలిచిన 'ద కరాటే కిడ్' సిరీస్ గురించి ఈ వారం హాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ...





పిల్లలను పెద్దలను ఆకట్టుకునే ది కరాటే కిడ్

మార్షల్ ఆర్ట్స్ నేపథ్యంలో సాగే చిత్ర సిరీస్ ఇది. అమెరికాకు చెందిన స్క్రీన్‌ప్లే రైటర్ రాబర్ట్ మార్క్ కామెన్ ఈ సిరీస్ సృష్టికర్త. కుంగ్ ఫూ, కరాటే వంటి యుద్ధవిద్యలు చుట్టూ తిరిగే ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 సినిమాలొచ్చాయి. 1984లో తొలి సినిమా విడుదలైంది. విమర్శకుల ప్రశంసలతోపాటు విశేష ప్రేక్షకాదరణ పొందింది. కలెక్షన్ల పరంగానూ సత్తాచాటింది. సిరీస్ మొత్తం 62 కోట్ల డాలర్లను వసూలు చేసింది. పలు సమస్యలను ఎదుర్కొనే మార్షల్ ఆర్ట్స్ విద్యార్థి, మాస్టర్ చుట్టూనే ఈ సిరీస్ మొత్తం తిరుగుతుంది.



ద కరాటే కిడ్:

ఈ చిత్ర సిరీస్‌లో వచ్చిన తొలి చిత్రమిది. 1984లో విడుదలైన ఈ చిత్రానికి జాన్ జి అవిల్డ్‌సన్ దర్శకత్వం వహించారు. ఉద్యోగం కోసం తల్లితో కలిసి న్యూ జెర్సీ నుంచి కాలిఫోర్నియాకు వస్తాడు డానియల్. తల్లికి మంచి జాబ్ దొరుకుతుంది. ఓ రోజు చిన్న వివాదం కారణంగా కరాటే స్కూల్ విద్యార్థులంతా ఏకమై డానియల్‌ని కొడుతుంటారు. అది చూసిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మియాగి అతన్ని రక్షిస్తాడు. వారిని ఎదుర్కోవడానికి కరాటే నేర్చుకోవాలనుకుంటాడు. అందుకోసం మియాగి వద్ద శిష్యుడిగా చేరి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంటాడు. అద్యంతం కఠినంగా సాగే శిక్షణలో కష్టపడి నెగ్గుతాడు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రొఫెషనల్‌గా తయారై తన ప్రత్యర్థుల భరతం పట్టడమనే ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మార్షల్ ఆర్ట్స్ అంటే కరాటే ఒక్కటే కాదు, చాలా అంశాలున్నాయని, అది జీవితాన్ని నేర్పిస్తుందని తెలిపే ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందడంతోపాటు విమర్శకుల ప్రశంసలందుకుంది. ఇందులో డానియల్ పాత్రలో రాల్ఫ్ మచ్చియో, మియాగి పాత్రలో పాట్ మోరిటా నటించారు. దాదాపు 90 మిలియన్ డాలర్లను వసూలు చేసిన ఈ చిత్రం సహాయనటుడి విభాగంలో ఆస్కార్‌కు నామినేట్ అయ్యింది.

ద కరాటే కిడ్ 2

'ద కరాటే కిడ్' చిత్రానికి కొనసాగింపుగా దర్శకుడు జాన్ జి.అవిల్డ్‌సన్ 1986లో ఈ చిత్రాన్ని రూపొందించారు. మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మియాగి వద్ద డానియల్ ట్రైనింగ్ తీసుకుంటుంటాడు. అదే సమయంలో మియాగి తండ్రి చనిపోతాడు. అప్పుడు తన పాత ప్రేమ జ్ఞాపకాలు డానియల్‌కు గుర్తుకొస్తుంటాయి. ప్రేమతోపాటు ఓ ప్రత్యర్థి కూడా తరచూ ఇబ్బంది పెడుతుంటాడు. మరి ఆ ప్రత్యర్థిని ఎదుర్కొని తన ప్రేమను ఎలా సక్సెస్ చేసుకున్నాడనే ఇతివృత్తంతో ఈ అమెరికన్ మార్షల్ ఆర్ట్స్ చిత్రాన్ని రూపొందించారు. 115 మిలియన్ డాలర్లను వసూలు చేసి కమర్షియల్‌గా మంచి విజయం సాధించింది. ఇందులో డానియల్ పాత్రలో రాల్ఫ్ మచ్చియో, మియాగి పాత్రలో పాట్ మోరిటా తమదైన ప్రత్యేక నటన కనబర్చి ఆకట్టుకున్నారు. డానియల్ ప్రియురాలి పాత్రలో నోబు మెక్‌కార్తీ నటించారు. అది అస్కార్‌కు సైతం నామినేట్ అయ్యింది.

ద కరాటే కిడ్ పార్ట్ 3

'ద కరాటే కిడ్' చిత్రానికి రెండవ సీక్వెల్‌గా రూపొందిన చిత్రమిది. జాన్ జి.అవిల్డ్‌సెన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం 1989లో విడుదలైంది. తన కరాటే స్కూల్‌ను పాడు చేసినందుకుగానూ డానియల్, మాస్టర్ మియాగిపై కక్ష్య తీర్చుకోవాలని ప్రత్యర్థి జాన్ క్రీసె ప్లాన్ చేస్తాడు. అందుకు కరాటే ఎక్స్‌పర్ట్, బడా వ్యాపారవేత్త టెర్రీ సహకారం తీసుకుంటారు. వీరిద్దరూ కలిసి కరాటే టోర్నమెంట్‌లో డానియల్‌ని ఓడించాలని పన్నాగం పన్నుతారు. కానీ మియాగి ఇచ్చిన ప్రోత్సాహంతో డానియల్ వారిని ఎలా ఓడించాడనేదే ఈ చిత్రం. క్రీడా స్ఫూర్తినిచ్చే చిత్రంగా నిలిచిన ఈ చిత్రంలో డానియల్ పాత్రలో రాల్ఫ్ మచ్చియో, మియాగి పాత్రలో పాట్ మోరిటా అద్భుతంగా నటించారు.

ద కరాటే కిడ్ పార్ట్ 3
'ద కరాటే కిడ్' చిత్రానికి రెండవ సీక్వెల్‌గా రూపొందిన చిత్రమిది. జాన్ జి.అవిల్డ్‌సెన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం 1989లో విడుదలైంది.

ద నెక్ట్స్ కరాటే కిడ్..

డానియల్‌ని విజయవంతంగా కరాటే విన్నర్‌ని చేసిన తర్వాత మియాగి తన స్నేహితుడైన సైనికాధికారిని కలుస్తాడు. ఆ టైమ్‌లో రెండో ప్రపంచ యుద్ధం జరుగు తుంటుంది. తన మనవరాలు చాలా ఇబ్బందులు పడుతుందని, ఆమెకు కరాటే శిక్షణ ఇవ్వమని ఆ సైనికాధికారి మియాగికి చెబుతాడు. జూలీ స్కూల్లో తోటి విద్యార్థులతో, ఇంట్లో బామ్మతో, బయట వ్యక్తులతో మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతుంటుంది. ఈ సమస్యలన్నింటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మియాగి ఆమెను మానసికంగా ధృడ పర్చడంతోపాటు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పించి ధైర్యవంతురాలైన అమ్మాయిగా తీర్చి దిద్దడమే ఈ చిత్ర ఇతివృత్తం. క్రిస్టోఫర్ కెయిన్ దర్శకత్వంలో 1994లో రూపొందిన ఈ అమెరికన్ మార్షల్ ఆర్ట్స్ చిత్రం విమర్శకుల ప్రశంసలందుకుంది. ఇందులో జూలీ పాత్రలో హిల్లరీ స్వాంక్, మియాగి పాత్రలో పాట్ మోరిటా అద్భుత మైన నటనతో ఆకట్టుకున్నారు.



ద కరాటే కిడ్

ఇది 1984లో జాన్ జి అవిల్డ్‌సెన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రానికి రీమేక్. ఉద్యోగం కోసం తల్లి హెన్సన్‌తో కలిసి చైనా వస్తాడు టీనేజ్ కుర్రాడు స్మిత్. అక్కడ బుల్లీ అనే గ్యాంగ్‌చేత దాడికి గురవుతాడు స్మిత్. దాదాపు చనిపోయే పరిస్థితి నుంచి మెల్లగా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, థెరపిస్ట్ హన్ సమక్షంలో కోలుకుంటాడు. అతని వద్దే ఉంటూ మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంటాడు. అత్యంత కఠినమైన పరిస్థితుల్లో శిక్షణ ఇస్తుంటాడు హన్. మరి ఆ కఠిన పరీక్షలను నెగ్గి ప్రొఫెషనల్ మార్షల్ ఆర్ట్స్ వ్యక్తిగా తన ప్రత్యర్థులను ఎదుర్కోవడమనే ఇతివృత్తంతో రూపొందించిన చిత్రమిది. హెరాల్డ్ జ్వార్ట్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం 2010లో విడుదలైన మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులో మాస్టర్ హన్ పాత్రలో జాకీ చాన్, స్మిత్‌గా ప్రముఖ హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ తనయుడు జాడెన్ స్మిత్ నటించడం విశేషం.



మేధస్సును గురించి గొప్పగా చెబుతుంటారు అందరూ. కాని మానవ జీవితాన్ని నడిపించేది అదృష్టమే కాని మేధస్సు కానేకాదు. -సి.సి.రో



ఒకప్పటి సీనియర్ నటుడు ఎన్‌టీఆర్ అడవి రాముడు సినిమా నుంచి నేటి తరం మహేష్‌బాబు నటించిన బ్రహ్మోత్సవం దాకా నాలుగు దశాబ్దాల పాటు తెలుగు సినిమా రంగంలో తిరుగులేని రికార్డులు నెలకొల్పారు కోటగిరి వెంకటేశ్వరరావు. ఆయన ఎడిటింగ్ చేసిన చిత్రాలలో అధికశాతం విజయాన్ని మూటగట్టుకున్నవే కావడం విశేషం. ఐదు సార్లు ఉత్తమ ఎడిటర్‌గా నంది అవార్డులు అందుకున్న కోటగిరి వెంకటేశ్వరరావు గురించి తెలుసుకుందామా...



ఎడిటింగ్‌లో నాలుగు దశాబ్దాల కోట(గిరి)

కోటగిరి వెంకటేశ్వరరావు గారి పూర్వీకులు జమీందారు దగ్గర దివాన్లుగా పనిచేశారు. వీరికి ముగ్గురు అన్నయ్యలు మరియు ఇద్దరు అక్కయ్యలు. అందరికన్నా కోటగిరి గోపాలరావు పెద్దవాడు. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో అన్నగారే ఇంటి బాధ్యతలను చూశారు. బ్రతుకు తెరువు కోసం మద్రాసు చేరి, జమిందారు గారి స్టుడియోలో ఆదుర్తి సుబ్బారావు లాంటి వారి సినిమాలకు ఎడిటింగ్ చేస్తుండేవారు.

చదువు మీద శ్రద్ధ తగ్గి పదవ తరగతి పాసైన తర్వాత వెంకటేశ్వరరావు కూడా మద్రాసు చేరి మొదట ఒక స్టిల్ పొటోగ్రాఫర్ దగ్గర సహాయకునిగా చేరారు. తర్వాత ఎడిటింగ్‌లో చేరి అన్నయ్య దగ్గర పనిలోని మెలకువలు నేర్చుకున్నాడు. గోపాలరావు గారు అప్పుడు కె.రాఘవేంద్రరావు గారి అడవి రాముడు (1977) సినిమా కోసం పనిచేస్తుండగా తను కూడా రెండు పాటల్ని ఎడిట్ చేసి సహాయం చేశారు. ఇదే తన మొదటి సినిమాగా టైటిల్స్‌లో చూపించారు.



రాజమౌళి వద్ద శిష్యరికం: రాఘవేందర్రావు గారి సినిమాలతో పాటు, బి.గోపాల్, భారతీ రాజా, ఎన్టీరామారావు మొదలైన ఎందరో సినీ దర్శకుల మరియు నిర్మాతల చిత్రాలకు పనిచేశారు. ఎస్.ఎస్.రాజమౌళి దర్శకుడిగా స్థిరపడక ముందు ఇతని దగ్గర ఒక సంవత్సర కాలం ఎడిటింగ్ నేర్చుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫెడరేషన్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై ఆరు సంవత్సరాలుగా ఎన్నో సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించారు. ఈ సంస్థ కోసం విరాళాలు పోగు చేసి స్వంత ఆఫీసును నిర్మించారు. సహధర్మచారిణి సుజాతను పెళ్ళిచేసుకున్నారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు.

పురస్కారాలు: 2004 : సై సినిమా కోసం నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2005 : సుభాష్ చంద్రబోస్ సినిమా కోసం పనిచేసి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2007 : యమదొంగ సినిమాకి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2009 : మగధీర సినిమా కోసం పనిచేసి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2010 : డార్లింగ్ సినిమాకి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

తనతో ఎడిటింగ్ సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకుంటారు మన దర్శకులు అంటారు తల పండిన ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు. ఆయన కె. రాఘవేంద్రరావు దగ్గర నుంచి నేటి ఎస్ ఎస్ రాజమౌళి వరకూ రెండు తరాల దర్శకులని, ఎడిటింగ్‌లో మూడు యుగాల టెక్నాలజీ నీ చూశారు. అవి మూవీయోలా, స్టెయిన్ బెక్, ఎవిడ్ ఎడిటింగ్ పద్ధతులు.

ఎడిటింగ్‌లో తొలి రెండు యుగాలు:

ఎడిటింగ్‌లో తొలి రెండు యుగాలైన మూవీయోలా, స్టీన్ బెక్ రోజుల్లో నెలల తరబడి ఫిలిం రీళ్ళని కత్తిరించుకుంటూ, అతికించుకుంటూ ఉండేవాళ్లమని అంటారు కోటగిరి. ఇప్పుడు ఎవిడ్ విధానంతో 15 రోజుల్లో ముగించేస్తున్నామన్నారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రశాంతంగా కన్పించే కోటగిరి, మగధీరలో ఒక్క ఆ సంక్షుభిత శత శత్రు సేన వధ మెగా సీనుకే రోజుల తరబడి ఎడిటింగ్ చేస్తూంటే, మళ్ళీ పాత రోజులు గుర్తొచ్చా యన్నారు. మనోనేత్రమే ఎడిటర్‌కి అనివార్య మవుతోంది. గ్రాఫిక్స్ కాలం డిమాండ్ చేస్తున్న అదనపు యోగ్యత ఇది.

మూవీయోలా కాలంలో మొత్తం సినిమా షూట్ చేసి ఇచ్చాక, ఆప్టికల్స్ భాగాల్ని తర్వాత చిత్రీకరించి పంపేవారు. అవెలా ఉంటాయోనని ఊహించుకుంటూ గడిపేవాళ్ళం అంటారు కోటగిరి. ఇప్పుడు తిరగబడింది. ఇప్పుడు ముందుగానే బ్లూ మ్యాట్‌లో గ్రాఫిక్స్ అవసరమైన భాగాల్ని చిత్రీకరించేసి, ఎడిటింగ్‌కి పంపిస్తున్నారు. దీంతో ఆ బ్లూ మ్యాట్ నేపథ్యంలో, ఎదురుగా లేని దృశ్య విశేషాల్ని మేము కూడా అంతర్నేత్రంతో చూసి, అ ప్రకారం ఎడిటింగ్ చేయాల్సి వస్తోంది అని వివరించారు కోటగిరి. ఎందుకిలా? అనడిగితే, ఇలా కాకుండా సినిమా షూట్ చేసినట్టే గ్రాఫిక్స్ భాగాల్ని కూడా పూర్తి స్థాయిలో చేస్తే, ఎడిటింగ్‌లో కోట్లాది రూపాయలు నష్టపోతారు కాబట్టి! అన్నారు. కనుక ఈ రియల్స్ (అంటే ఎడిట్ చేసిన బ్లూ మ్యాట్ వెర్షన్)నే గ్రాఫిక్స్‌కి పంపిస్తారన్నారు.









అడవిరాముడితో ప్రస్థానం: 1977లో రాఘవేంద్రరావు తీసిన అడవిరాముడుకి పాక్షికంగా ఎడిటింగ్ చేసే అవకాశం కల్పించడంతో, అప్పటిదాకా అసిస్టెంట్‌గా వున్న కోటగిరి, ఎడిటర్‌గా ప్రమోటయ్యారు. ఆ తర్వాత వేటగాడు నుంచీ మొదలు పెట్టి చేసిన వందలాది సినిమాల్లో 80 శాతం రాఘవేంద్ర రావువే. ఇంకా సింగీతం శ్రీనివాసరావు, కె. కోదండ రామిరెడ్డి, బి. గోపాల్, కె. బాపయ్య, ఎస్ ఎస్ రాజమౌళి మొదలైన ఎందరో అగ్రదర్శకుల సినిమాలకి ఎడిటర్‌గా ఉంటూ వచ్చారు. డిజిటల్‌లో ఎడిటింగ్ పద్ధతిని 1987లో అమెరికాలో విలియం జె. వార్నర్ ప్రవేశపెట్టాడు. దాన్ని ఎవిడ్ అన్నాడు. అలా 1992లో కిల్ ఆల్ ది లాయర్స్ మొదటి ఎవిడ్ ఎడిటెడ్ సినిమా అయింది. అప్పట్నించీ ప్రపంచ వ్యాప్తంగా ఎవిడ్ లోనే సినిమాలు ఎడిటింగ్ జరువుకుంటూ వస్తున్నాయి.

ఈ విధానమేమిటో వివరించారు కోటగిరి. మొదట ల్యాబ్ కొచ్చిన నెగెటివ్‌ని డెవలప్ చేస్తారు. దాన్ని ఎడిటింగ్‌కి పంపిస్తారు. ఇవి 400 అడుగుల నిడివి చొప్పున మేగజైన్స్‌గా వుంటాయి. 4, 5 మేగజైన్స్ చొప్పున కలిపి ఒకటిగా చేసి, టెలిసినీ అనే యంత్రంలో లోడ్ చేస్తారు. ఇక్కడ అసిస్టెంట్లు కలర్ కరెక్షన్ , లైటింగ్ కరెక్షన్ వగైరా పూర్తి చేసి, డివి కామ్ కేసెట్ లో రికార్డు చేసి ఎవిడ్ విభాగానికి పంపిస్తారు. ఇక్కడ మళ్ళీ అసిస్టెంట్లు ఆ షాట్స్ లో ఓకే చేసిన టేక్స్ ని క్లాప్ బోర్డు రిఫరెన్సుగా తీసుకుని, వరుసక్రమంలో పేర్చి, నగారా నుంచి తీసిన సౌండ్ ని కలిపి ఎడిటర్ కి అందిస్తారు. అప్పుడు దర్శకుడితో కూర్చుని ఎడిటర్ తన పని ప్రారంభిస్తాడు.

నూజివీడు నుంచి అసలు ఎడిటర్ అవుదామని మద్రాసు వెళ్ళ లేదీయన. అక్కడి వాహినీ స్టూడియోలో అన్నగారైన సుప్రసిద్ధ ఎడిటర్ కోటగిరి గోపాలరావు తనని స్టిల్ ఫోటోగ్రాఫర్స్ మోహన్ జీ– జగన్ జీ ల దగ్గర పెట్టించారు. కానీ ఆ డార్క్ రూమ్ లోనే తన జీవితం గడిచిపోవడం ఇష్టంలేక వచ్చేసి అన్నగారి సరసన చేరి, కాలక్రమంలో ఎడిటర్‌గా రూపాంతరం చెందారు. సై, సుభాష్ చంద్ర బోస్‌లతో బాటూ మగధీర కీ నంది అవార్డు లందుకున్న కోటగిరి ప్రస్తుతం ఐదారు సినిమాల ఎడిటింగ్ పనులతో బిజీగా వున్నారు.

తెలుసుకోండి'లా'

నేను 1982లో ఒక దళిత మహిళను రిజిస్టర్డ్ వివాహం చేసుకున్నాను. నాకు ఇంటర్ చదువుతున్న 17 ఏళ్ళ కూతురున్నది. నా భార్య ఆమె కులం సర్టిఫికేటు తీసుకుంటే ఉద్యోగం దొరుకుతుంది. మాల కులం అని రాయిద్దామంటోంది. నేను ముందు జాగ్రత్తగా అమ్మాయి మా రెడ్డి కులంలో పెండ్లి సంబంధం కోసం రాయిద్దామంటున్నాను. చట్టం ప్రకారం నా కూతురు ఏ కులాని చెందినది?

– దయాకర్ రెడ్డి, కడప

మీది ప్రేమ వివాహం కనుక పిల్లకు తండ్రి కులం సంక్రమిస్తుంది. మీరు ఉద్యోగం గురించి తల్లి కులం సర్టిఫికేటు తీసుకుంటే అది నేరమవుతుంది. కనుక అలాంటి పనికి పాల్పడవద్దు. చట్టపరంగా మీ కూతురుకు మీ కులమే వస్తుంది. దీనికి భిన్నంగా నడుచుకుంటే ముందుముందు సమస్యలు ఎదురవుతాయి.

★★★



నా భర్తకు దాదాపు 15 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. తాను కష్టపడిన సంపాదనతో కొన్ని సొంత ఇల్లు, కొన్ని భూములు ఏర్పరుచుకున్నారు. నాకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. అందరికి వివాహాలయ్యాయి. నా భర్త 5 సంవత్సరాల ముందు ఒక వీలునామా వ్రాసి వాళ్ళ అన్న కొడుకు దగ్గర పెట్టుకొన్నాడు. ఈ మధ్య కాలంలో అనగా 2 సంవత్సరాల క్రితం నా భర్త చనిపోయినాడు. ఆ తరువాత నా పిల్లలు ఎవరి సంసారం వాళ్ళు చూచుకొనుచూ నన్ను సరిగా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై నా కుమారులను, కోడళ్ళను అందరినీ పిలిపించి గ్రామ పెద్దల ద్వారా పంచాయితీ పెట్టగా ఎవరి కష్టాలు వాళ్ళు ఏకరువు పెట్టుచున్నారు కానీ, నా గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది చూచిన గ్రామ పెద్దలు ఒక నిర్ణయం చేసి కాగితం వ్రాసి ఇచ్చిన్నారు. అది ఏమనగా నీ భర్త సంపాదించిన ఆస్తుల మొత్తం పై నీకు చట్ట ప్రకారంగా హక్కు గలదు. కావున ఈ భూమిని అనుభవించు కొనిగానీ, కౌలుకు ఇచ్చుకొని దాని ద్వారా గానీ నీ పోషణ చేసుకోమన్నారు. దానికి వీలుగానిచో కొంత ఆస్తి అమ్ముకోవాలని వ్రాసి ఇచ్చినారు. దీనికి నా కుమారులు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. దీని అధారంతో నేను కొంత భూమి అమ్ము కొనుటకు పెట్టగా, నా భర్త అన్న కొడుకు అభ్యంతరం చేసినాడు. అది ఏమనగా మా బాబాయి నీకు వీలునామా వ్రాసినాడు గానీ దానిలో అమ్మడానికి వీలు లేదు అని వ్రాసినాడు. కావున ఆలాంటి భూమిని నీవు అమ్మడానికి వీలులేదు అని కోర్టులో నాపై కేసు వేసినాడు. దీని గూర్చి నాకు గల అధికారం నా భర్త ఆస్తులు న్యాయపరంగా వారసురాలుని కనుక నాకు అమ్ముకోవడం, జరుగు విధముగా న్యాయపరంగా హక్కు గూర్చి చెప్పుతూ... ఒకవేళ నా భర్త వ్రాసిన వీలునామా రిజిష్టరు కానిచో దానికి గల హక్కులు చెప్పగలరు.

– అనసూయమ్మ, వనపర్తి

మీ భర్త కష్టపడి సంపాదించిన ఆస్తికి తప్పక చట్ట పరంగా వారసురాలు మీరే. అదే విధంగా సర్వహక్కులు మీకు గలవు. గానీ ఇక్కడ మీ భర్త వ్రాసిన వీలు నామా రిజిష్టరు కావలసిన అవసరం లేదు. దాని ని తెల్ల పేపరుపై వ్రాసినా అది న్యాయపరంగా చెల్లుబాటు అవుతుంది. అలాంటి వీలునామా రిజిష్టరు కానిది చెల్లవు అని ఎక్కడా లేదు. అందువలన మీరు మీ భర్త అన్న కొడుకు దగ్గరకు వెళ్ళి మీ భర్త వ్రాసిన వీలునామాలోని పరిమితులు, షరతు లు, మీకు గల హక్కులు పరిశీలించ గలరు. ఆలాంటి షరతులను బట్టి మీకు మీ భర్త ఆస్తు లపై హక్కుగలదు. అదే విధంగా ఈ మధ్య కాలంలో ఒక కేసులో... భర్త ఉగ్రా రావ్ సింగ్ నుంచి విల్లు ద్వారా సంక్రమించిన ఇం టి స్థలాన్ని అమ్ముకొనుటకు వితంతువుగా ఉన్న వదిన ధన్‌వతికి హక్కు లేదంటూ జగన్ సింగ్ అనగా అమె భర్త యొక్క తమ్ముడు సు ప్రీమ్ కోర్టులో సవాలు చేయగా క్రింద గల అ లహబాద్ హై కోర్టులు జగన్‌సింగ్ అనగా ఆమె మరిది కేసు కొట్టి వేయగా దానిని సుప్రీం కోర్టు మాత్రం వీలునామాలోని షరతుల్ని బట్టి ఆ ఇల్లు అమ్మడానికి వీలులేదు. ఇది ఆమె భర్త ఆస్తి అయినందున చట్ట ప్రకారం వారసు రాళ్ళు, హక్కుదార్లు అయిన వీలునామా ప్రకారం అమ్మడానికి పి. సదాశివం సభ్యులుగా ఉన్న ధర్మాసనం వివరణ ఇచ్చినది. అక్కడ వీలునామా ద్వారా వచ్చిన ఆస్తులు పూర్తిస్థాయిలో హక్కు కలదు అని చెప్పవచ్చును.

★★★

కులాంతర వివాహం - సంతానం



నాకు 1989లో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు. నా భార్య... పిల్లల్ని తీసుకుని తల్లి గారింటికి వెళ్ళిపోయి దాదాపు 8 మాసాలవు తున్నది. తల్లిగారి ఇంట్లో పిల్లలను వదిలిపెట్టి ఎక్కడికి వెళ్ళిందో తెలియదు. మా అత్తమామలను అడిగితే మాకు తెలియదని చెబుతున్నారు. కానీ సరైన కారణం చెప్పడం లేదు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పండి.

– వీరేంద్ర, కరీంనగర్

మీ భార్య మీతో గొడవ పడ్డట్లు గాని, అక్రమ సంబంధం ఉన్నట్లు గాని ఇతర కారణాలేవీ చెప్పలేదు. ఏ కారణం చెప్పకుండా మీ భార్య మీ నుంచి దూరంగా ఎందుకు వెళ్ళిందో తెలీడం లేదు. కనీసం మీ అత్తమామలు కూడా చెప్పడం లేదు. కనుక భార్యను సంసారానికి రమ్మని కాంజుగల్ రైట్స్ మేరకు ఫామిలీ కోర్టు ద్వారా భార్యను పిల్లలను అడిగే హక్కు మీకుంది. లేదా మీ అత్తమామలపై అనుమానముంటే పోలీసు కేసు పెట్టండి. ఇదే కాక మానవహక్కుల సమాచారం కింద చైర్మన్‌కు లెటర్ రాస్తే మీకు న్యాయం జరుగుతుంది.

గృహారంభ ప్రవేశ ముహూర్త విశేషాలు

ముహూర్త విశేషాలు

ప్రత్యేక కాలాల్లో గృహ నిర్మాణ నిషేధం (గోచార బలం)

యజమాని జన్మరాశి నుంచి రవి, చంద్ర, గురు, శుక్రులు బలహీనంగా ఉన్నా, అస్తంగతులైనా (చంద్ర, గురు, శుక్రులు), నీచ రాశుల్లో సంచరి స్తున్నా, రవి, బలహీనంగా ఉంటే గృహ యజమానికి, చంద్రుడు బలహీ నంగా ఉంటే యజమానురాలికి, గురుడు బలహీనంగా ఉంటే సుఖానికి, శుక్రుడు బలహీనంగా ఉంటే ధనానికి నష్టం సంభవిస్తుంది.

గురువు, చంద్ర, రవులు అష్టకవర్గులో బలంగా ఉన్నప్పుడు ఉపనయన, వివాహ అనగా శుభకార్యాలు చేసుకోవచ్చు.

గోచార బలం కంటే వేధ గోచార బలం, దాని కంటే అష్టకవర్గు బలం, దాని కంటే రూపబలం బలమైనది, గోచారశుద్ధి స్థూలమైనది.



యజమాని, చంద్ర నక్షత్రానికి, వాస్తు నక్షత్రానికి సమ్ముఖ చంద్రుడై ఉండగా గృహం నిర్మిస్తే, కర్త ఆ గృహంలో నిర్మించలేదు. పృష్ఠ చంద్రుడైతే దొంగల వలన ధనహాని, కలుగుతుంది. పురస్థితత్వాన్ని లగ్నాన్ని అనుసరించి పరిశీలించాలని కొందరు అంటారు.

తూర్పు ముఖం ఇల్లు కట్టదలచినప్పుడు లగ్నంలో చంద్రుడు ఉంటే పురఃచంద్రుడు అవుతాడు. దక్షిణ ముఖం ఇల్లు కడుతుంటే వామ చంద్రుడు అవుతాడు. పశ్చిమ ముఖం ఇల్లు కడుతుంటే పృష్ఠ చంద్రుడు అవుతాయి. ఉత్తర ముఖం ఇల్లు కడుతుంటే కుడివైపున్న చంద్రుడు అవుతాడు.

తిథులు ప్రత్యేక ద్వార నిషేధాలు

పూర్ణిమ నుండి కృష్ణ పక్ష అష్టమి వరకు తూర్పు ముఖ ద్వారం గల ఇల్లు ప్రారంభించకూడదు. కృష్ణ నవమి నుంచి చతుర్దశి వరకు ఉత్తర ముఖ ద్వారం గల ఇల్లు ఆరంభించకూడదు. ఆమావాస్య నుంచి శుక్లాష్టమి వరకు పశ్చిమ ద్వారం గల గృహం ఆరంభించకూడదు. శుక్ల నవమి నుంచి చతుర్థశి వరకు దక్షిణ ముఖ ద్వారం గల ఇల్లు ప్రారంభించకూడదు.

ధనిష్ఠా పంచకాల్లో స్తంభం ఎత్తురాదు. గృహారంభం పగటి వేళే చేయాలి. ప్రవేశం రాత్రివేళ కూడ చేయవచ్చు.

రాహుముఖం

పునాదులు తవ్వడం ప్రారంభించడానికి ఉత్తమమైనవి దిక్కు తెలుసుకోవడానికి రాహు ముఖస్థితి పరిజ్ఞానం కావాలి. అది దేవాలయాలకు గృహాలకు, జలాశయాలకు వేరువేరుగా ఉంటుంది.

దేవాలయ విషయంలో భూమిని తవ్వడం (పునాదులు తవ్వడం) ప్రారంభించడానికి ఈ రాహు ముఖాన్ని పరిశీలించి, దానికి వెనుక నున్న విదిక్కు తవ్వడం ఆరంభించడం మంచిది.

గృహ ప్రవేశం–ముఖ ద్వారాన్ని అనుసంచి శుభ నక్షత్రాలు

తూర్పు ముఖ ద్వారం గల ఇంటిలో గృహ ప్రవేశానికి రోహిణి, మృగశిరలు మంచివి.

దక్షిణ ముఖ ద్వారం గల ఇంటికి గృహప్రవేశానికి ఉత్తర, చిత్త,

పశ్చిమ ముఖ ద్వారం గల ఇంటిలో గృహ ప్రవేశానికి అనూరాధ, ఉత్తరాషాడలు

ఉత్తర ముఖ ద్వారం గల ఇంటిలో ప్రవేశానికి ఉత్తరాభాద్ర, రేవతులు మంచివి.

గృహ ప్రవేశ సమయంలో శకున ఫలం

సుశకునాలు

పుణ్యాహవచనం, శంఖధ్వని, వేద ధ్వని, నీటి కుండ వేధ, వేత్తలు, వీణ తదితర మంగళ వాయిద్యాల, పిల్లలు ఉన్న స్త్రీ, గురువులు, మృదంగాది వాద్యాలు, స్వచ్ఛమైన తెల్లని బట్టలు కట్టిన కన్యక, సారవంతమైన మట్టి, ఆవులు, సుగంధం గల పుష్పాలు, బంగారం, వెండి, ముత్యాలు, పగడాలు, భక్ష్యాలు, కస్తూరి, కట్టబడిన ఒక పశువు, కిరీటం (తలపాగ), చందనం, అద్దం, విసిన కర్ర, మాంసం, పెరుగు, పాలు, పల్లకి, ఛత్రం, చేపలు, దంపతులు తదితరాలు ఆయురారోగ్యాలను వృద్ధి చేస్తాయి. కమలం, సంగీతం, తెల్ల ఎద్దు, లేడి, ఏనుగు, గుర్రాలు, శకునం వస్తే స్త్రీ శుఖం, ధనం, ఆరోగ్యం, సుఖం, ఆయుష్మ ఇస్తాయి. వేశ్య అంకుశం, దీపం, పూలదండ, బాలి, వర్షం (చిరుజల్లులు అని సంప్రదాయం) గృహారంభ ప్రవేశ సమయాల్లో శుభ ప్రదాలు, అభీష్ట ప్రదాలు.

సుసర్ల.బాబురావు
ఎం.ఎ (ఆస్ట్రోలజీ)

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

బాహుబలిలో ఛాన్స్ మిస్ చేసుకున్న తారలు







బాహుబలి ఇండియన్ ఫిలిమ్ ఇండస్ట్రీ స్టామినా చూపిస్తూ ముందుకు దూసుకువెళుతున్న చిత్రం. ఈ చిత్రంలో నటించిన తారల ఇమేజ్ ఇప్పుడు ఎక్కడికో వెళ్లిపోయింది. ఐతే బాహుబలి చిత్రం అనుకోగానే దర్శకుడు రాజమౌళి ప్రధాన పాత్రల్లో కొందరిని అనుకున్నారట. వారు ఆయన పిలుపుకు నో చెప్పడంతో ప్రత్యామ్నాయంగా కొందరిని తీసుకున్నారట.

ఇంతకీ ఆ పాత్రలు ఏమిటో ఒక్కసారి చూద్దాం. బాహుబలి తల్లి పాత్ర శివగామిగా శ్రీదేవిని అడిగారట. ఐతే అందుకు శ్రీదేవి నో చెప్పిందట. దానితో ఆ పాత్రకు రమ్యకృష్ణను తీసుకున్నారు. ఆ తర్వాత బాహుబలిలో కీలక పాత్ర కట్టప్ప. ఈ పాత్రకు తొలుత మలయాళ హీరో మోహన్ లాల్ ను అనుకున్నారట. ఆయనను సంప్రదిస్తే ఏడాదికే మూడు నాలుగు సినిమాలు చేసే మోహన్ లాల్, ఐదేళ్లపాటు ఒక్క సినిమా కోసమా అని తల అడ్డంగా ఊపారట. దాంతో ఆ పాత్రకు సత్యరాజ్ ను తీసుకున్నారట.

ఇక భల్లాల దేవ పాత్ర. ఈ పాత్రలో తొలుత వివేక్ ఒబెరాయ్ అయితే కరెక్ట్ అనుకున్నారట. ఆయన ఆ పాత్రలో చేయనని చెప్పడంతో రానాను అడిగారట. భల్లాల దేవ పాత్రకు ఎంత ప్రాముఖ్యత వచ్చిందో తెలియనిది కాదు. ఇక అవంతిక క్యారెక్టర్. ఈ పాత్రకు బాలీవుడ్ సెక్సీ బ్యూటీ సోనమ్ కపూర్ అయితే సరిపోతుందని సంప్రదిస్తే ఆమె కూడా రెండుమూడేళ్ల కాల్షీట్లు ఎవ్వరికీ ఇవ్వకుండా చేయడం కష్టమని నో చెప్పేసిందట. దానితో ఆ పాత్ర తమన్నాను వరించింది. ఇక చివరిగా దేవసేన పాత్ర.

బాహుబలి చిత్రంలో దేవసేనగా తొలుత నయనతారను అనుకున్నారట. నయనతార అన్నేళ్లపాటు ఒక్క చిత్రం కోసం కూర్చోవడం కుదరదని చెప్పడంతో అనుష్కకు ఇచ్చారట రాజమౌళి. అలా పాత్రలు చేజారిపోయినవారంతా తప్పు చేశామే అని నిట్టూర్పులు విడుస్తున్నారట. అదీ సంగతి.





తొలి దశలో ముందడుగేసిన ఫ్రెంచ్ ఓటర్లు






ఓటు వజ్రాయుధం..ప్రజలే ప్రభువులు..ప్రజలు తలుచుకుంటే బండ్లు ఓడలువుతాయి. ఓడలు బండ్లవుతాయి. రాజకీయ నినాదాలకు తెరదించి, సరికొత్త వాదం తెరమీదికి వస్తుం.ప్రస్తుతం ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల యవనికపై ఇదే దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ప్రపంచం దేశాలు చూపు ఈనెల 7న జరగబోయే ఫ్రాన్స్ అధ్యఎన్నిక రెండో విడత పోలింగ్ పై పడింది. ముఖ్యంగా ఫ్రాన్స్ ప్రజల తీర్పుకోసం యూరోపి.యన్ యూనియన్ దేశాలు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నాయి.

ఫ్రాన్స్ గత కొంతకాలంగా ఉగ్రవాదులకు లక్ష్యంగా మారడంతో, ఆ దేశ అధ్యక్ష ఎన్నికలు ఐరోపాదేశాలతో పాటు ప్రపంచం వ్యాప్తంగా ఆసక్తిని రేపుతున్నాయి. గత 23న జరిగి తొలివిడత ఎన్నికల్లో ఏ అభ్యర్థికి 50 శాతం ఓట్లు రాక పోవడంతో మలివిడత ఎన్నికలు అనివార్యం కావడం మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. తొలివిడతలో అక్కడి ప్రజల లిచ్చిన తీర్పు సరికొత్త విశ్లేషణలకు తెరతీసింది. ప్రపంచ వ్యాప్త వ్యాప్తంగా అగ్రరాజ్యం అమెరికా సహా పలు దేశాల్లో అతివాదం, సంకుచిత జాతీయ వాద ధోరణలు ప్రభలుతున్న తరుణంలో ఫ్రాన్స్ ప్రజల తీర్పు సహ జంగానే ఆసక్తి రేకెత్తిస్తే, తొలివిడతలో ఫాన్స్ ఓటర్ల తీర్పు రాజకీయ అనుభవం లేని కొత్తపార్టీ అభ్యర్థివైపు వైపు మొగ్గు చూపడం మరింత చర్చనీయాంశంగా మారింది. ఫాన్స్ ఎన్నికల ప్రచారం లోను ఈ సంకుచిత జాతీయవాదం, అదివాదం వినిపించినా ప్రజలు మాత్రం గతానికి భిన్నంగా తొలివిడత తీర్పునిచ్చారు. ఈ తీర్పు యూరోపియన్ యూనియన్ ఉనికిపై ప్రభావం చూపే అవకాశాలు ఉండడంతో ఈయూ దేశాలు ఈనెల 7న జరగనున్న మలివిడతపై దృష్టి కేంద్రీకరించాయి.




తొలి విడతలో ముందడుగేసిన ఫ్రెంచ్ ఓటర్లు

ప్రపంచ దేశాలు ఎంతఆసక్తిగా ఎదురు చూశారో, అంతకుపదిరెట్లు ఆసక్తిని రేకెత్తించేలా ఫ్రెంచ్ ఓటర్లు తొలివిడతలో తీర్పు నిచ్చి అందరి అంచనాలను తలకిందులు చేశారు. తొలివి దశ పోలింగ్‌లో ఏ అభ్యర్థికి 50శాతం ఓట్లు రాకపోవడంతో మలిదశ ఎన్నికలు అనివార్యం అయ్యాయి. ఫ్రాన్స్‌లో దశాబ్దాలుగా వస్తున్న సంప్రదా యాన్ని తోసిరాజని, ఉల్కాపాతంలా దూసుకు వచ్చిన ఎన్ మార్చ్ (ముందడుగు) పార్టీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు, పోటీచేసిన 11మందిలో అగ్రభాగాన నిలిపారు. ఇప్పటి వరకు అక్కడి ప్రజలు లెఫ్ట్ పార్టీలు, లేదా ఉదారవాద పార్టీలు మద్దతిచ్చిన అధ్యక్ష ఎన్నికల్లో గెలిపించడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఎనికల్లో మద్యేవాధ రాజకీయ పార్టీ అభ్యర్థి ఎమ్మాన్యుయల్ మాక్రాన్, జాతీయ అతివాదాన్ని, ఉగ్రవాదం నేపథ్యంలో ముస్లిం వ్యతిరేకతను ప్రేరేపించిన నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి మారినే లీ◌ెఎన్‌లకు వరుసగా మొదటి రెండు స్థానాల కట్టబెట్టారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెక్ పెట్టారు. మాక్రాన్ కు 23.9 శాతం, లీ పెన్ కు 21.4 శాతం ఓట్లు వచ్చాయి. ఇక కన్జర్వేటివ్ ఫ్రాంకోయిస్ పిలాన్‌కు

దశాబ్దాల సంప్రదాయానకి తెర?
ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచం చూపు

19.శాతం ఓట్లు ,వామపక్ష అభ్యర్థి మెలెంకన్‌కు 19.6శాతం ఓట్లు వచ్చాయి. తొలి రౌండ్ ఎన్నికల్లో ఎవరికీ 50 శాతం ఓట్లు రాకపోతే, మలిదశ నిర్విహించడం జరుగుతుంది. అదీ తొలివిడత ఎన్నికల్లో మొదటి రెండు స్థానాలు పొందిన వారు రెండో విడతలో పోటీ పడడం ఇక్కడ ఆనవాయితి. దీంతో అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన మొత్తం 11 మంది అభ్యర్థుల్లో తొలిదశలో మొదటి రెండు స్థానాలు పొందిన మాక్రాన్, లీ పెన్ ల మధ్యం ఈనెల 7న మలిదశ పోటీ జరుగునుంది.

అనూహ్యంగా దూసుకొచ్చిన మాక్రాన్

ఎవ్వరూ ఊహించని పరిణామం.. గత సంప్రదాయానికి విభిన్నం..పెద్దగా రాజకీయ అనుభవం లేని, ఎన్ మార్చ్ పేరుతో కొత్తగా పార్టీ పెట్టి పోటీచేసిన మాక్రాన్ అనూహ్యంగా దూసుకొచ్చారు. సర్వేల అంచనాలను సైతం తలకిందులు చేశారు. తొలివిడత ఎన్నికల్లో ప్రథమ స్థానంలో నిలిచి ఉదారవాదులకు ఊరట కల్గించారు. యూరప్ ఖండం ఎంతో ఉత్కంఠతో ఎదురు చూసిన ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నిక తొలిదశ పోలింగ్‌లో మధ్యే వాద రాజకీయ పార్టీ అయిన ఎన్ మార్చ్ నేత ఇమ్మాని యెల్ మాక్రాన్‌ది పైచేయి కావడం ఊరట నిచ్చింది. 7న జరుగునున్న రెండోదశలోనూ ఆయనే విజయం సాధిస్తాడన్న అంచనాలకు తావిచ్చింది. యూరప్ యూనియన్ నుంచి బయటకు రావాలా వద్దా అంటూ గతేడాది జరిగిన జూన్‌లో జరిగిన ఎన్నికల్లో జాతీయాద పార్టీలు విజయం సాధించాయి. అంతెందుకు ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో జాతీయవాది ట్రంప్ విజయం సాధించారు. దీంతో ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల్లో తీవ్రవాద వ్యతిరేకతను ప్రేరేపించే, జాతీయవాదంతో బరిలో నిలిచిన ప్రధాన అభ్యర్థులు కొందరు ప్రచారం నిర్వహించారు. ట్రంప్ మాదిరిగా విజయం సాధించ వచ్చని అనుకున్నారు. ఈవాదాన్ని బలంగా వినిపించిన నేషనల్‌ఫ్రంట్ అభ్యర్థి లీపెన్ బలంగా వినిపించారు. అంతేకాదు సర్వేలు కూడా ఆమెవైపు మొగ్గూచూపాయి.అంతే కాదు ఇలాంటి ధోరణులు యూరప్‌లో చాలా చోట్ల ప్రభలడం అందరిని ఆందోళనకు గురిచేసింది. అయితే ఇటీవల ఎన్నికలు జరిగిన నెదర్లాండ్స్ పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఉదారవాదులకు కొంత ఊరట కల్గిస్తే, ఫ్రాన్స్ తొలిదశ ఫలితాలు మాక్రాన్ ప్రథమ స్థానంలో నిలవడం మరింత సంతృప్తిని ఇచ్చిందని చెప్పాలి.మాక్రాన్ గెలుపు ఈయూని బలం పుంచుకునేలా చేస్తుందని విశ్లేషకులు అంచనా. ఎందుకంటే వలస లు, ఇస్లామిక్ తీవ్రవదాన్ని తీవ్రంగా వ్యతిరికించి అమెరికా అధ్యక్షఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించినట్లే, తాము విజయం సాధించ వచ్చని ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన పలువురు అభ్యర్థులు ఆదిశలో ప్రచారం సాగించారు. అయితే తామొకటి తలిస్తే దైవం ఇంకోటి తలచినట్లు ఓటర్లు గతానికి భిన్నంగా స్పందించారు. ఎప్పుడు పార్టీలకు, అభ్యర్థులకు మధ్య సాగే పోటీ ఈసారి విధానాలకు మధ్య పోటీగా మారాయి. దీంతో ఐరోపా సమాఖ్య, అమెరికా ఇతర దేశాలకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయనడం అక్షర సత్యం.

మరోవైపు....ఇప్పటికే ఈయూ నుంచి బ్రిటన్ బయటకు వచ్చేసింది.నెదర్లాండ్స్, జర్మనీ, ఆస్ట్రియా, పోలెండ్ తదితర దేశాలు బ్రిటన్ గళం అందుకున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల్లో తొలివిడతలో ముందు వరుసలో ఉన్న లీపెన్ సైతం ఈయూ నుంచి వైదొలగాలన్న వాదనను ప్రచారంలో బలంగా వినిపించారు. అంతేకాదు ఉగ్రవాదులు, శరణార్ధులు, వలసలపై తీవ్రస్థాయిలో గళం విప్పారు. ఏటా పదివేల మందికి మించి వలసలను అనుమతించమని తేల్చి చెప్పారు. పోటీలో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఫ్రాంకోయిస్ పిలాన్ మాత్రం ఆర్థిక, సామాజికి సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కంచడమే ప్రదాన ద్యేయంగా బరిలో నిలిచారు. అయితే లీపెన్‌కు ప్రత్యర్థులైన ఎన్ మార్చ్ పార్టీ నేత మాక్రాన్, వామపక్ష పార్టీల అభ్యర్థి జీన్ లక్ మాత్రం లీపెన్ పై నిప్పులు చెరిగారు. లీపెన్ ఇస్లామ్ వ్యతిరేక బావజాలంతో దేశాన్ని విడగొట్టేందుకు , లౌకిత తత్వాని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని ఆరోపిస్తూ ప్రచారంసాగించారు. అయితే నలుగురు ప్రధాన అభ్యర్థులు మధ్య హోరా హోరి సాగిన పోరులో మద్యేవాధ రాజకీయ పార్టీ ఎన్ మార్చ్ అభ్యర్థి మాక్రాన్ అనూహ్యంగా ముందంజలో నిలిచారు.ఇది ఫ్రాన్స్ రాజకీయ చరిత్రలో కొత్త పరిణామం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదయానికి ఇది చరమ గీతం.

ఫ్రాన్స్ భవిష్యత్తును తేల్చనున్న మలిదశ
మాక్రాన్ గెలుపు ఖాయం?

ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల మలిదశపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. తొలిదశ ఎన్నికల్లో గత సంప్రదాయానికి భిన్నంగా ప్రజలు స్పందించడంతో మలిదశపై విశ్లేషణలు ఊపందుకున్నాయి.పైగా సామాజిక ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్న ఫ్రాన్స్ భవిష్యను తేల్చే ఎన్నికలు కావడంతో వీటికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. మలి దశలో పోటీపడనున్న లీపెన్, మాక్రాన్‌లలో గెలుపు ఎవ్వరిదన్నది చర్చనీయాంశంగా మారింది. సర్వేలు, అంచనాలు ఎలా ఉన్నా తొలిదశ పోలింగ్ సరళి, అనంతర పరిణామాలు విశ్లేషిస్తే మాక్రాన్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకుల అంచనా.

తొలిదశలో అనూహ్యంగా పుంజుకున్న ఎన్ మార్చ్ అభ్యర్థి మాక్రాన్‌కు ఫలితాలు వెలువడిన అనంతరం మద్దతు పెరుగుతోంది. మాక్రాన్ గెలవాలని పాలక పార్టీ నేతలు కోరుకుంటున్నారు. రిపబ్లి కన్ పార్టీకి చెం దిన పిల్లోన్, సోషలిస్టు హామన్ తమ మద్దతు మాక్రాన్‌కు ఇవ్వను న్నట్లు ప్రచారం సాగు తోంది. వామపక్ష అభ్యర్తి మెలెంకన్ సెతం పరోక్షంగా మాక్రాన్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈయూ మద్దతు దారులైన యూరోకాట్లు మాక్రాన్ గెలుపును కోరుకుంటు న్నారు. ఐరోపా సమాఖ్య బలోపేతానికి కృషిచేస్తానని మాక్రాన్ ప్రకటించడమే అం దుకు కారణం. అంతే కాదు లీపెన్ అధికారంలోకి వస్తే ఫ్రాన్స్ నాశనం అవుతుందని, గందర గళపరిస్థితులు నెలకొంటాయని యూరోకాట్లు ప్రచారం చేస్తున్నారు. ఈయూ మద్దతు దారులు మలివిడతలో మాక్రాన్‌కు మద్దతుగా నిలబడితే అతని గెలుపుఖాయంమని, పోల్‌సర్వేలు తేల్చి చెబుతున్నాయి. యూరోకాట్ల మద్దతు ఉంటే మలివిడతలో మాక్రాన్ కు 62శాతం, లీ పెన్ కు 38 శాతం ఓట్లు వస్తాయిని కూడా సర్వేఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. తొలివిడతలో వివేచన చూపిన ట్లుగానే మలి దశ ఎన్నికల్లోను ఫ్రెంచ్ ప్రజలు వ్యవహరిస్తారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. బ్రిటన్,అమెరికా, ఆస్ట్రియా వంటి జాత్యహంకార దేశాలకు భిన్నంగా వ్యవహరించే ఫాన్స్ లో అతివాద జాతీయవాది నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి లీపెన్ గెలువునకు అవకాశాలు లేక పోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అమెరికా ఎన్నికల్లో జాత్యహంకార, విద్వేష వ్యాఖ్యలు చేస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రపంచ వ్యాప్తంగానే కాదు ఆ దేశంలోను వ్యతిరేకత వ్యక్తమైనా, పోల్ సర్వేలు క్లింటన్‌కు అనుకూలంగా వచ్చినా ట్రంప్ విజయం సాధించడం తెలిసిందే.ఈ నేపథ్యంలో ట్రంప్ మాదిరిగానే అతివాద జాతీయ వాదం వినిపిస్తున్న లీపెన్ గెలిచే అవకాశాలు లేప పోలేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

మరోవైపు తొలివిడత ఫలితాల నేపథ్యంలో యూరోప్ మార్కెట్లు ఒక్కసారిగా హైజంప్ అయ్యాయి.

> తొలిదశలో అనూహ్యంగా పుంజుకున్న ఎన్ మార్చ్ అభ్యర్థి మాక్రాన్‌కు ఫలితాలు వెలువడిన అనం తరం మద్దతు పెరుగుతోంది. మాక్రాన్ గెలవాలని పాలక పార్టీ నేతలు కోరుకుంటున్నారు. రిపబ్లి కన్ పార్టీకి చెందిన పిల్లోన్, సోషలిస్టు హామన్ తమ మద్దతు మాక్రాన్‌కు ఇవ్వను న్నట్లు ప్రచారం సాగుతోంది. వామపక్ష అభ్యర్తి మెలెంకన్ సెతం పరోక్షంగా మాక్రాన్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈయూ మద్దతు దారులైన యూరోకాట్లు మాక్రాన్ గెలుపును కోరుకుంటున్నారు.

తొలివిడతలో మాక్రాన్ గెలుపుతో ట్రేడర్లకు , ఇన్వేస్టర్లకు హూషారు వచ్చింది. డాలరు మారకంతో యూరో విలువు ఐదు నెలల గరిష్ఠానికి తాకింది. మొత్తానికి మలివిడత ఫలితాలు వెలువడిన అనంతర పరిణాలు మాత్రం మాక్రాన్ గెలుపు ఖాయమన్న సర్వేఫలితాలకు, వాదనలకు బలం చేకూర్చుతుంది. మొత్తానికి మలివిడత ఫలితాలు ఫ్రాన్స్ దేశ భవిష్యత్తును తేల్చడమే కాదు, ఐరోపా సమాఖ్య ఉనికిపై తీవ్ర ప్రబావం చూపడం ఖాయం.

రెండో దశ ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థులు-వివరాలు

1.ఎమ్మాన్యయేల్ మాక్రాన్

ఎన్ మార్చ్ పార్టీ అభ్యర్థి
వయస్సు--39సంవత్సరాలు
ఇప్పటి వరకు ఇతనే పిన్నవస్సు అభ్యర్థి
ఇంతవరకు ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదు
మాజీ ఆర్థక మంత్రి
మాజీ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకర్
దేశాధ్యక్షుడు హోలాండే వద్ద ఆర్థిక సలహాదారుగా పనిచేశారు
లెఫ్ట్ లేదు, రైట్ లేదు అన్న స్లోగన్‌తో 2016, ఏప్రిల్ నెలలో ఎన్ మార్చ్‌ని స్థాపించారు.
తన కంటే 20 సంవత్సరాలు పెద్దదైన ఫ్రెంచ్ టీచర్‌ను వివాహం చేసుకున్నారు.
తొలివిడత ఎన్నికల్లో ప్రథముడిగా నిలిచారు.ఎన్నికల్లో ప్రకటించిన ప్రధాన హామీలుపబ్లిక్ సెక్టార్‌లో ఉద్యోగాలను 120,000కు కుదించి, బడ్జెట్ లోటును తగ్గించడం.
కార్పోరేషన్ ట్యాక్స్ ను 35 శాతం నుంచి 25 శాతానికి తగ్గించడం.
టీచర్ల కొరత ఉన్న చోటికి ఉపాధ్యా.యులను పంపడం. పాఠశాలల్లో సెల్ ఫోన్ వాడకాన్ని నిషేధించడం.
ఐరోపా సమాఖ్యను బలోపేతం చేయడం.
యూరోజోన్ దేశాల మధ్య తత్సంబంధాలు మెరుగు పరచటం.

2.మారినే లీ పెన్

నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి
వయస్సు...48
2011లో తండ్రి నుంచి నేషనల్ ఫ్రంట్ వారసత్వం.
అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇది మూడోసారి.
2015లో జరిగిన రీజనల్ ఎన్నిల్లో నేషనల్ ఫ్రంట్ కు మెరుగైన ఓట్లు సాధించడంలో కీలక భూమికి పోషించారు.
2004లో యూరోపియన్ పార్లమెంటకు ఎన్నికయ్యారు.
ఈమె రెండు సార్లు విడాకులు తీసుకున్నారు.ఈమెకు ముగ్గురు పిల్లలు.
తొలిదశ ఎన్నికల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు.

ఎన్నికల్లో ప్రకటించిన ప్రధాన హామీలు..

ఐరోపా సమాఖ్యలో ఫ్రాన్స్ ఉండాలా, వైదొలగాలా అనే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ.
న్యాయపరమైన వలసలను ఏటా 10,000కు పరిమితం చేయడం.
తీవ్రవాద మసీదుల మూసివేత. సంక్షేమ గృహాల్లో ఫ్రెంచ్ జాతీయలకు ప్రాధాన్యత.
పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలు..వారానికి 35 పనిగంటలు.
ముస్లింలు బహిరంగంగా ముసుగులు, డాబుసరి మత చిహ్నాలు ధరించడంపై నిషేధం.





వింతలు- విడ్డూరాలు



బ్యాలెన్సింగ్ రాక్

కృష్ణన్ వెన్న బాల్ అని పిలువబడే ఈ బ్యాలెన్సింగ్ రాక్ తమిళనాడులో ఉంది. 20 అడుగుల ఎత్తు, 5 మీటర్ల వెడల్పు, 250 టన్నుల బరువున్న ఈ రాక్ కొండ అంచున ఉంటుంది. గట్టిగా గాలి వస్తే పడుతుందా అన్నట్లుండే ఈ రాక్, పర్యాటకుల దృష్టిని కట్టిపడేస్తుంది.,సూర్య తాపాన్ని తట్టుకోలేక తనవద్దకు వచ్చే ఎన్నో జంతువులకు నీడనిచ్చే ఈ రాక్, ప్రకృతిలోని ఎన్నో వింతల్లో ఇది మహావింతగా చెప్పుకోవచ్చు.

హృదయాకారపు సరస్సు

దేవుడు మంచి చిత్రకారుడు. ఈ ప్రకృతి కాన్వాయ్ పై ఎన్నో అద్భుతాలు తన కుంచెతో చిత్రించాడు. అలా చిత్రించినదే సహజ సిద్ధైన మన్సులను దోచే హృదయాకారపు సరస్సు.కేరళలోని చెన్నెరా శిఖఱం వద్ద 6,900 అడుగుల ఎత్తులో ఉంది ఈ సరస్సు. ఇంతవరకు ఈ సరస్సు ఎండిన దాఖలాలు లేకపోవడం విశేషం.





లోనార్ క్రేటర్ లేక

50 వేల సంవత్సరాల క్రితం ఉల్కాపాతంతో ఏర్పడి, ప్రపంచంలోనే అతిపెద్ద సరస్సుగా ప్రఖ్యాతి గాంచిఃన లోనార్ క్రేటర్ లేక్ ..ఇది మహారాష్ట్రలోని లోనార్ పట్టణం సమీపం లో ఉంది. అంతే కాదండో పద్మపురాణం, స్కందపురాణాల్లో ఈ సరస్సు ప్రవస్తావన ఉంది. ఇది సజసౌందర్యానికి ఓ మచ్చుతునక.





సెయింట్ మేరీస్ ఐలాండ్

అగ్నిశిలలతో ఏర్పడిన అద్భుతమైన ద్వీపం సెయింట్ మేరీస్ ఐలాండ్. ఇది కర్నాటక రాష్ట్రంలో ఉంది. ఇక్కడ బసాల్టిక్ లావా చల్లారి, వివిధ రకాలైన అందమైన ఆకృతులు ఏర్పడ్డాయి.ఇవి చూడడనికి మానవ నిర్మిత ఆకృతులుగా కనిపించినా అగ్నిపర్వతం నుంచి వెలువడిన లావా చల్లారితే, 60 మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడిన సహజ ఆకృతులు మాత్రమే.

హోగేనక్కల్ జలపాతం

భారత దేశంలోని అత్యంత అద్భుతమైన జలపాతాలల్లో హోగేనక్కల్ జలపాతం చెప్పుకోతగ్గది. ఇది తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో ఉంది. ఈ జలపాతం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ జలపాతంలో పడవల మీద ప్రయాణించడం మరుపురాని అనుభూతిని మిగిలిస్తుంది.

తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టెటస్

కథ

గోదావరి తీరం కథలు

గోపాలరావు పేరు వింటే ఆ ఊళ్లో పసిపిల్లలు పాలు తాగరు. ఆడవాళ్లు వీధి ముఖం చూడరు. అతనికో అందాల కూతురు ఉంది. కుందనపు బొమ్మ. పేరు అమ్మడు. అమ్మడనేది ముద్దుపేర్లెండి. కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుకుంటోంది. తల్లిలేని పిల్ల. ఒక రోజు ఓ కొంటె కుర్రాడొకడు ఆమె క్లాసులోంచి బైటకొస్తుంటే ఎదురుగా వెళ్లి అమ్మడిని ఢీ కొట్టాడు. అంతే ఆ వార్త అమ్మడు తండ్రి గోపాలరావు చెవిన పడేసింది. ఆ సాయంకాలం ఆరుగంటలకు ఆ విద్యార్థి వీపంతా తాటలు లేచింది.

తనదాకా వస్తేగానీ



ఆ రోజు మొదలు ఆ పిల్లవైపు కన్నెత్తి చూడగల మగధీరుడు లేకుండా పోయాడు.

నరుడికి నాలుగు కాపాలాలంటారు పెద్దలు. అలాగే దుర్మార్గుడి ఆగడాలకు కూడా పాపం పండేవరకూ అని చెబుతారు.


అలాగని అంతా అదేదో నీతి కథలోలాగ ధర్మం జయించి ఆధర్మం మట్టిలో కలిసిపోతుందనుకునేరు సుమా! పాపీ చిరాయువని అన్నారు మరికొందరు పెద్దలు.

ఒకరోజు ఎడతెరపి లేకుండా వర్షం కుండపోతగా ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లు...మినిస్టర్‌గారి చవకబారు ఉపన్యాసం తాలూకు ధారలా వచ్చేస్తోంది పగలే చీకటి వ్యాపించినట్లయింది. కాలేజీలో క్లాసులు క్యాన్సిల్ చేశారు. అమ్మడు తిరిగి వస్తూ వర్షం తగ్గేదాకా స్నేహితురాలి ఇంటి దగ్గర ఆగిపోయింది. పెందరాళే ఇంటికెళ్దామని ఎంత ప్రయత్నించినా వాన తగ్గలేదు. అమ్మడు స్నేహితురాలు ఈ రాత్రికి తమ ఇంటి దగ్గరే ఉండిపొమ్మని అడిగింది.

గోపాలరావు ఇ ంటి దగ్గర కూతురి రాక కోసం కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. నమ్మినబంటు సోపుల్ని దగ్గరకు పిల్చి వొరేయ్! అమ్మాయిగారు పొద్దున్ననగా పోయింది. ఈ పాటికి తిరిగొచ్చేసేయాలి. కొద్దిగా దాని ఆచూకీ తెలుసుకుని తొందరగా కూడా వెంటబెట్టుకొచ్చెయ్! మళ్లీ దార్లో ఏ కల్లు కొట్టో కనబడితే అక్కడాగితే రే నీ పీక తెగ్గోసి సింహద్వారానికి ఏలాడ గట్టించేత్తా! అంటూ హుకుం జారీ చేశాడు గోపాల్రావ్.

అమ్మడి కోసం బయల్దేరిన సోపులికి కల్లుకొట్టు కరుణించిన దేవతలా కనిపించింది. దగ్గరకి రమ్మన్నట్లు కన్నుగొట్టినట్లయింది. అంత చలిలో వేడి కోసమన్నా తాగాలనిపించి దగ్గరున్నది పదిరూపాయలదీ తాగేశాడు. తూలిపోతూ ఊడుతున్న లుంగీ సర్దుకుంటూ వానలో తడుస్తున్నాడు. కంబద్దిగా వర్షం తగ్గుముఖం పట్టింది. అలాగని జడి పడటం మాత్రం మానలేదు. కొంతదూరం వెళ్లేటప్పటికి అమ్మడు వాడికి ఎదురుగా సదురూ బెదురూ లేకుండా వస్తూ కనిపించింది. సోపులు పట్టరాని ఆనందంతో రండమ్మాయిగో...రూ! త...తవురికో...కోసం నాన్నగోరు...అంపారు...అంటూ ముద్దముద్దగా మత్తు మత్తుగా మందు మజాలో తేలిపోతూ, కళ్లు వాలిపోతూ మాట్లాడుతున్నాడు.

ఆమె దగ్గరకు రాగానే ఆకాశఃలో ఢమరుక ధ్వని చేస్తూ మెరుపు మెరిసి దూరంగా ఎక్కడో పిడుగు పడింది. అమ్ము భయంతో వెళ్లి సోపులి గుండెలమీద వాలి తలదాచుకుంది. ఇరువురి వేడి వేడి నిట్టూర్పుల మధ్య కాలం సాగిపోతుంది. అంతే ఆమెకు కోతికి కొబ్బరి చెక్క దొరికినట్లుగా ఎత్తుకుని పక్కనున్న పాడుబడ్డ బంగ్లాలోనికి తీసుకుని చక్కాపోయాడు. దూరం నుంచి కొందరు ఆ దృశ్యాన్ని చూస్తున్నా వాడిని ప్రతిఘటించగల శక్తి లేక నోరు వెళ్లబెట్టుకుని నిలబడిపోయారు. తొందరపడి తామెటువంటి పని చేసినా వాడు పచ్చినెత్తురు తాగుతాడు. కొందరు తమకెందుకీ రంధి అన్నట్లు తలుపులు బిడాయించుకుని కిటికీల గుండా సందుల్లోంచి చూడసాగారు.



శీలాన్ని పోగొట్టుకున్న అమ్మడు బొట్టు చెరిగి, బట్టలు చిరిగి, చెదిరిన కుంకుమతో భారంగా నడుస్తూ ఇంటికెళ్లింది. ఎదురుగా గోపాలరావు కనిపించాడు అమ్మడు రూపుదాల్చిన శోక దేవతలా అతడికి కనిపించింది. అతడు ఏదో జరగరానిది జరిగి ఉంటుందని భావించాడు. పరుగున వెళ్లి తండ్రి గుండెల్లో తలదాచుకుని కుళ్లి కుళ్లి ఏడుస్తూ నాన్నా! నాన్నా! వాడు వాడు న...న్ను అంటూ ఆపై మాటలు చెప్పడానికి గొంతు పెగల్లేదు. ఆమె కంటతడి ఆగలేదు. పరిస్థితి సాంతం అర్థం చేసుకోవడానికి గోపాలరావుకు అట్టే సేపు పట్టలేదు. అమ్మడిని లోనికి వెళ్లమని సైగచేశాడు.

పిడికిలి బిగుసుకుంది. కళ్లు చింతనిప్పులయ్యాయి. వేగంగా ఇంట్లోకి నడిచి తన డ్రాయర్ సొరుగులో ఉన్న రివాల్వర్ తీశబూడు. బుల్లెట్స్ నింపాడు. చీకట్లో కోపంతో కలిపిపోయాడు. అరగంటలో తిరిగి వచ్చేశాడు. అంతే! సోపులు ప్రాణాలు గోపాలరావు ఈ అనంతవాయువుల్లో కలిపేశాడన్నమాట. రివాల్వర్ డ్రాయర్ సొరుగులో పెట్టాడు. కూతురి గదిలోకి వెళ్లేటప్పటికీ ఊహించని దృశ్యం సాక్షాత్కరించింది. అప్టికే అమ్మడు ఫ్యాన్‌కి చీర కొంగు కట్టి పీకకు ఉరి పోసుకుని ప్రాణం పోయి అచేతనంగా వ్రేలాడుతూ కనిపించింది. దూరంగా క్రిందికి తన్నబడిన ముక్కాలి పీట వెక్కిరిస్తూ దర్శనమిచ్చింది.



దిక్కులు పిక్కటిల్లేలా...అమ్మడూ! ఎంత పని చేశావు! అంటూ అరిచాడు. అప్పటికిగాని గోపాలరావుకి తను ఎంత మంది ఆడ కూతుళ్ల శీలాలతో ఆడుకున్నదీ జ్ఞప్తికి రాలేదు.

–డా. మంతెన సూర్యనారాయణ రాజు

ఎన్నికలంటే రాయతీల వరాల జల్లులు దిద్దుకోలేని పెద్ద తప్పు

గ్రేటర్ హైద రాబాద్ వాసులకు ప్రభుత్వం వరాలు ప్రకటించింది, సాధారణ, మధ్యతరగతి వర్గాలకు ఆస్తిపన్ను రూ. 1200 లోపు ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఇక నుంచి కేవలం రూ.101 చెల్లిస్తే సరిపోతుంది. దీంతో మొత్తం అయిదు లక్షల పైన కుటుంబాలకు పాత బకాయిలతో దాదావు రూ.86 కోట్లమేర ప్రయోజనం చేకూరనుంది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికలను వురస్కరించుకొని ప్రభుత్వం గ్రేటర్ వాసులపై వరాల జల్లు కురిపించింది. అందుకు ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసింది. ఇల్లు అలకగానే పండగ కాదు అన్నట్లు, మన ముఖ్య మంత్రి గారు ఇంకోటి గుర్తు పెట్టుకోవాలి. ఇలా రాయతీలు ప్రకటిస్తే రేవు రాష్టంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇలాగే రాయతీలు ఇస్తూ పోతూ ఉంటే అప్పుడు తెలంగాణా ధనిక రాష్ట్రం కాస్తా నిధుల కొరతతో వురోగతి లేని రాష్ట్రం అవటం తధ్యం. ప్రజలకి కూడా ఎన్నికలంటే ప్రభుత్వ రాయతీల రాజకీయ వరాల జల్లులు అని భావిస్తారు, ఆశిస్తారు. రాజకీయ లబ్ధికి రాయతీలు ఇవ్వటం ఆంటే పార్టీ అభివృఎద్ధికి అవరోధం కల్పించటం అవుతుంది. ఈ బాటన నడిచిన ఎన్నో ప్రముఖ పార్టీలు గతంలో అడ్రస్ లేకుండా పోయాయి.

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201 ,హైదరాబాద్ 500044

ఇంటి నుండి పట్నానికి ఎంత దూరం?

అప్పారావు పట్నం నుండి షేరింగ్ కారులో సగం దూరం ప్రయాణించాడు, షేరింగ్ ఆటోలో 18% ప్రయాణించాడు,ఫ్రెండ్ మోటార్ సైకిల్ మీద 19% ప్రయాణించాడు, మిగిలిన ఆరున్నర కిలోమీటర్లు పొలాల గట్ల మీద నడుకుంటూ ఇంటికి చేరాడు ఆ దారిలో ఏ వాహనం నడవవు. అతడి ఇంటి నుండి పట్నానికి ఎంత దూరం?

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044

జవాబు::: ఇంటి నుండి పట్నానికి దూరం 50 కిలోమీటర్లు.

రాము, సోముకు ఎన్నెన్ని మార్కులు వచ్చాయి?

రాముకు గణితంలో సోము కంటే 20% ఎక్కువ వచ్చాయి, కాని సోముకు ఇంగ్లీష్ లో రాము కన్నా 15% ఎక్కువ ఇంగ్లీష్ లో వచ్చాయి. ఇద్దరికీ మొత్తం మార్కులు 261 వచ్చాయి. అయితే రాముకు, సోముకు ఒక్కొక్క సబ్జెక్టు లో ఎన్నెన్ని మార్కులు వచ్చాయి?

జవాబు ::: రాముకు గణితంలో 72 ఇంగ్లీష్ లో 60 సోముకుగణితంలో 60 ఇంగ్లీష్ లో 69 మార్కులు వచ్చాయి.

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడితీరుతాయి. -సిమర్స్

సూర్య బుడత



పేరు తెచ్చిన తంటా?

వెంకయ్య కి ప్రతీ సంవత్సరం తిరుపతికి వెళ్ళటం ఆనవాయితి, ఒక శుభ ముహూర్తాన స్వామి దర్శనం చేసుకోటానికి కుటుంబంతో తిరుపతికి పయన మయ్యాడు. వీరు వెళ్ళిన రోజు విపరీతమైన జనం గుడికి వచ్చారు, ఆ జనం గుంపులో భార్యకు కొడుకు గోవిందను జాగర్త గా చూసుకో అని అప్పగించాడు, తను కూతురు పద్మతో గుడికి వెళ్లారు. ఆ విపరీతమైన జనం తోపిడిలో తల్లి కొడుకు విడిపోయారు అయినా గోవిందా జాగర్త నన్నే చూస్తూ నడు, తొందర పడి గమ్మున ఎక్కడికి వెళ్ళకు అని మాటి మాటికి తల్లి గోవిందునితో అంటూనే స్వామి దర్సనం చేసుకొన్నారు. ఒక సందర్భంలో ఇద్దరి మద్య దూరం కంటికి కనిపించ నంత దూరం ఏర్పడింది. ఇక దర్శనం కాగానే గుడి ముందు బయటకు వచ్చి గోవిందా గోవిందా అంటూ అరవసాగింది. ఓ పావుగంట తరువాత వెంకయ్య కూతురు పద్మతో గుడి బయటకు వచ్చారు. భార్య ఒక్కతే గోవిందా గోవిందా అంటూ అరుస్తుంటే గుడిలో నుండి బయటకు వచ్చే భక్తులు కూడా గోవిందాకి వంత కలపసాగారు వారి గొవింద స్మరణకి తల్లి కి దుఖం ఆగక ఏడువు వచ్చింది. భక్తుల గోవిందుని నామం స్మరణకి, వెంకయ్య, కూతురూ గోవిందా నామంకి వంత పాడారు, తరువాత భార్య ద్వారా సంగతి తెలిసి, వెంకయ్య, కూతురు, భార్య ముగ్గురూ ఆ ప్రాంతం లో తిరుగుతూ గోవిందా అంటూ అరుస్తూ గోవిందుని కోసం వెతక సాగారు. ఓ గంట తరువాత మొత్తానికి గోవిందుని వెదికి పట్టుకోగలిగారు. వెంకయ్య, తిరుపతిలో జరిగిన సంఘటన తమ ఊరి వెంకటేశ్వర స్వామి గుడి పూజారికి చెప్పాడు, వెంకయ్యా నీకు ఒక మంచి సలహా ఇస్తాను, ఇక ముందు ఎప్పుడు తిరుపతి కి వెళ్ళాలన్నా ఇంటి నుండి బయలు దేరి, మరల ఇంటికి వచ్చే వరకు మీ అబ్బాయిని గోవిందా బదులు శ్రీనివాస్ అని పిలవండి, ఇంకో ముఖ్య విషయం ఏదైనా రద్దీ ప్రదేశాలకి వెళ్లే ముందుగానే అందరూ ఒక నియమం పాటించాలి, అదేమిటంటే, ఎవరు తప్పిపోయినా ముందుగానే నిర్ణయించుకొన్న ఏదో ఒక ప్రదేశం అది ఒక షాప్, చెట్టు, గేటు, బోర్డు అనుకోని అందరూ వచ్చేవరకు అక్కడే వుండాలి, అంతే గాని ఎక్కడ పడితే అక్కడ ఇతరుల గురించి వెతకకూదదు. అప్పుడు ఎటువంటి భయం, శ్రమ, ఆదుర్దా, టైం వృధా లేకుండా అందరూ చక్కగా ఆనందంగా ఎక్కడికైనా వెళ్ళచ్చు, ఈ సలహా పిల్లకే కాదు పెద్దవాలకి కుడా చక్కగా ఉపయోగ పడుతుంది. ఇక ముందు మీరు చెప్పినట్లే పాటిస్తా పూజారి గారు అని నమస్కారం పెట్టి ఆనందంగా ఇంటికి వెళ్ళాడు వెంకయ్య.


చామర్తి వెంకట రామ కృష్ణ , హైదరాబాద్

కోకో కోలా కథాకమామిషు..!

సమాజంలో కొన్ని సంపన్న వర్గాలు మంచి నీళ్ళు కూడా తాగడం మానేసి కోకోలా తాగుతున్న రోజులివి. మరీ అంతగా కాకపోయిన అన్ని తరగతులవారికీ కోకో కోలా అంటే పిచ్చి! ఈ కూల్ డ్రింక్ లో రసాయన ఎరువులు ఉన్నాయనీ అందువల్ల ఇది తాగితే ప్రమాదమని గతంలో పెద్దస్థాయిలో వార్తలొచ్చాయి. ఈ వార్తల్లో నిజాలున్నప్పటికీ మనం దీనిని తాగడం మానలేదు. ప్రపంచం మొత్తాన్ని ఇంత తీవ్రంగా బానిసలుగా చేసుకున్న ఈ శీతలపానియాన్ని డాక్టర్ జాన్ స్టిత్ పెంబర్ టన్ (1830–1888) అనే ఆయన కనిపె ట్టాడు. ఈయనది అమెరికాలోని అట్లాంటా లో ఉన్న జార్జియా టౌన్. వృత్తి రీత్యా ఫార్మాసిస్ట్ అ యిన పెంబర్‌టన్ రకర కాల పానియాలను తయారు చేస్తుండేవాడు. కోకా ఆకులను ఉపయోగించి అతడు తయారు చేసిన ఫ్రెంచ్ వైన్ ఆ రోజుల్లో చాలా ఆదరణ పొందింది. అయితే 1885లో అట్లాంటాలో ఫ్రెంచ్ వైన్ వంటి మత్తుపానియాలను నిషేధించారు. దాంతో పెంబర్‌టన్ రాబడిపోయింది. అప్పుడతడు మత్తు స్వభావం లేని కొత్త పానియాన్ని కనిపెట్టాలని నిశ్చయించుకున్నాడు. ఆ తర్వాత అతడు కోకా ఆకులకు, కోల నట్‌ను కలిపి, దానికి చక్కెర, సిట్రిక్ ఆసిడ్ మరికొన్ని సుగంధ ద్రవ్యాలను జత చేసి మే 8, 1886న కోకో కోలాను తయారు చేసి అమ్మడం మొదలె ట్టాడు. ఎంతో ప్రసిద్ధి పొందిన ఈ పానియాన్ని అతడు ఫ్రాంక్ రాబిన్‌సన్, డేవిడ్‌రో అనే మిత్రు లతో కలిసి తయారు చేసి అమ్మ డం మొదలెట్టడు. ఆ తర్వాత ఆ మిత్రులతో గొడవ రావడంతో కోకా కోలా ఫార్ములాను వాళ్ళకు అమ్మే శాడు. ఇప్పుడు మనం తాగుతు న్న కోకో కోలాకు, పెంబర్‌టన్ ఒరిజినల్ కోకో కోలాకు రుచిలో ఎంతో మార్పు వచ్చింది. కాలా నుగుణంగా కోకో కోలా రుచి మార్చుకున్నా దాని 'ఫార్ములా' ఇప్పటికీ సీక్రెట్ గానే ఉంది.



రంగులు వేయండి



ఎన్ని అట్ట పెట్టెలు కావాలి?

ఒక అట్టపెట్టెలో 32 చెప్పులు పెట్టచ్చు, 192 జతల చెప్పులు పెట్టాలంటే ఎన్ని అట్ట పెట్టెలు కావాలి?

జవాబు: 1922 32 = 12

పురుషుల స్త్రీల పిల్లల సంఖ్య ఎంత?

ఒక ఫంక్షన్ లో 72 మంది పాల్గొన్నారు, అందులో పురుషుల కన్నా స్త్రీలు రెండురెట్లు, స్త్రీలకు ఒకటిన్నర రెట్లు పిల్లలు పాల్గొన్నారు. అయితే వారి సంఖ్య విడి విడి గా ఎంత?

జవాబు:: 12 పురుషులు, 24 స్త్రీలు, 36 మంది పిల్లలు

